యాత్రికులు

లోచక్

రాత్రి వాన కురిసింది. తెల్లవారినా యింకా కురుస్తూనే వుంది.

చుట్టుపక్కల పూరిగుడిసెలు, బస్తీకి పోయే రోడ్డు, దాని ప్రక్కన టీ దుకాణం, ముందు బల్లలు, అన్నీ వానలో తడిసి పోయాయి తెల్లవార్లు.

టీ దుకాణం ఎదురుగా ఓ పెద్ద మర్రి చెట్టుంది. ఆ చెట్టు చాలా పురాతనమైంది. ఆ చెట్టుక్రింద ఎండాకాలం ఎన్నోబళ్లు, పశువులు, మనుషులు, నీడలో నిలుస్తారు. ఐనా ఆచెట్టుక్రింద ఇంకా ఖాళీవుంటుంది. క్రొత్తగా బస్తీకి బస్సులు వచ్చాక, ఆ చెట్టు క్రింద బస్సుస్టాండు వెలిసింది.

ఆ బస్సుస్టాండులో రాత్రి, ఆబోతు వానకొచ్చి నిలబడ్డది. రాత్రి అక్కడే నిద్రపోయింది. తెల్లారాక కూడా అక్కడేవుంది.

మాయింటి మేడమీద గదిలో కూర్చుంటే ఇవన్నీ కనుపిస్తాయి.

వానవల్ల బయటకు కదిలే వీలులేదు. నిన్న వచ్చిన పేపరు చూస్తూ కూర్చున్నా!

నాంచారయ్య, వానవల్ల టీ దుకాణం ఆలశ్యంగా తెరిచాడు.

మామూలు రోజుల్లో తెల్లవారు ఝామున కోడికూసేవేళకు, వచ్చి దుకాణం తెరవటం రివాజు.

పనికుర్రాడు, గిన్నెలు, డేకిసాలు వానలో గోతంకప్పుకుని కడుగుతుంటే నాంచారయ్య, పొయ్యిముట్టించే ప్రయత్నంలో వున్నాడు.

మావూరు అభివృద్ధికి నాంచారయ్య టీ దుకాణం చిహ్నం!

బస్తీకి రోడ్డువేసి చాలారోజులైంది. ఐనా బస్సులు రాలేదు. పట్నం వెళ్ళాలంటే 6 మైళ్ళు నడిచి బుఱదైనా! ఎండైనా, ప్రక్కవూరెళ్ళి బస్సెక్కాల్సిందే, అలా వుండేది పూర్వం.

మేం చదువుకునేరోజుల్లో ఆరోడ్డు కూడా లేదు. నడిచి ప్రక్కవూరెళ్ళి, చదువుకునే వచ్చేవాళ్ళం. మా నాన్నను సైకిలు కొనమంటే, రోడ్డువెయ్యనీ కొంటానన్నేవాడు. తీరా రోడ్డుపడ్డాక, కాలేజీ చదువులకు పట్నమే వెళ్ళాల్సి రావటంతో సైకిలల్లా మోటారు సైకిలైంది. మానాన్న అప్పుడూ కొనలేదు. వెధవ మోటారుసైకిలెందుకురా, కొన్నాళ్ళాగు, కారుకొందాం అనేవాడు.

ఆయన కారు కొనలేదు. కానీ చదువు పూర్తయింది. అప్పుడు, ఇంటిదగ్గరేవుండి వ్యవసాయం చేయించుకునేవాడికి, కార్లూ సైకిళ్లూ దేనికిరా? అన్నాడు. అని ఆ విషయాన్ని చాపచుట్టినట్లు చుట్టి, అటక మీద పారేశాడు.

రోడ్డువేసిన కొన్నాళ్ళకు, రాయలసీమ నుంచి, నాంచారయ్య మావూరొచ్చాడు. వచ్చేప్పుడు వెంట, గిరిజాల క్రాపు, నెత్తిన గుడ్డతో వచ్చాడు. వచ్చాక, రెండురోజులు వూళ్లో నాలుగువీధులు తిరిగి, మా మేడ కెదురుగా, మర్రిచెట్టుకు ప్రక్కగా, రోడ్డు వెంబడి ఓ పాకవేశాడు.

ఆ పాక ఎవర్నడిగివేశాడో ఎవరికీ తెలియదు. ఎవరన్నా అడిగితే మునసబుగారు వేసుకోమన్నారనేవాడు మొదట్లో. తర్వాత మునసబుగారే అడిగితే, కరణం పేరు చెప్పాడు. కొన్నాళ్ళయ్యేసరికి వూరి పంచాయతీ ప్రెసిడెంటు ఖాతాదారయ్యాడు. దాంతో మరెవ్వరూ నాంచారయ్యకు ఆ స్థలం గురించిగానీ, అందులోవేసిన పాక,టీ దుకాణం గురించిగాని ప్రశ్నించలేదు.

నాంచారయ్య, టీ దుకాణం పెట్టిన క్రొత్తల్లో నాకు అనుమానమొచ్చింది. ఇంత చిన్న పల్లెటూర్లో, అతగాడి దగ్గరికొచ్చి టీ ఎవరు తాగుతారాని! అలా నా అనుమానం, అలాగే వుండగానే నాంచారయ్య దుకాణంలో గ్రాంఫోను వెలిసింది.

ఆ గ్రాంఫోను, మునసబుగారు వయస్సులో వుండగా కొన్నది. కొన్నాళ్ళు వాడాక, వారు రేడియో కొనుక్కున్నారు. దాంతో ముందరొచ్చిన గ్రాంఫోను మూలపడ్డది.

వాంచారయ్య అతిచౌకగా ఆ గ్రాంఫోను కొన్నాడు. ఇంట్లో మూలపడున్న ఆ వస్తువు, ఏదోవిధంగా అమ్ముడైతే చాలని మునసబు గారు అమ్మేశారు. వాంచారయ్య పట్నం తీసుకెళ్ళి ఆ గ్రాంఫోను, రిపేరుచేయించి కొన్ని క్రొత్తరికార్డులు కొని తెచ్చాడు.

మొదట్లో గ్రామఫోను పాటలు మాత్రమే విందామనివెళ్ళిన జనం, తర్వాత తర్వాత వూరికే బేవారసుగా పాటలువిని వెళ్ళటం పెద్దమనిషితనం కాదనుకుని, టీ త్రాగేవాళ్ళు. ఒకరోజు త్రాగితే మర్రోజు వాళ్ళు రాకపోయినా, వాంచారయ్య కనపడ్డప్పుడు పలకరించి, 'క్రొత్తపాటలొచ్చాయి! ఓసారొచ్చి వినండి!' అని చెప్పేవాడు.

ఇలా కొన్నాళ్ళకు వాంచారయ్య టీ దుకాణానికి మనుషులు వస్తుండటంతో, అదొక సెంటరైంది వూరికి.

ఇదిలావుండగా, ఆ దుకాణం ముందు, ఓ ముసలి బిచ్చగాడు కూడ వెలిశాడు.

ఇంత చిన్నగ్రామంలో తిరిగ్గా టీ దుకాణం ముందు కూర్చుని అడుక్కోవటం ప్రారంభించిన ఆ బిచ్చగాడ్నిగురించి, కుతూహలమేసి, ఓ రోజు వాంచారయ్యను ప్రశ్నించా!

తెల్లటి మీసాలు, ఓ సారి దువ్వుకుని, 'అడాబాబు! జకరయ్యని మనవాడే! పొట్లోబడిలేదూ! ఆ బడెదురు యింట్లో వుంటాడు' అని చెప్పాడు వాంచారయ్య!

'మరి పెళ్ళాం పిల్లలు లేరా?'

'పెళ్ళాం ఈ మధ్యనే సచ్చినదంట బాబూ! పిల్లలున్నట్లు నాకేం తెలియదు!'

'మరి, ప్రొద్దస్తమానం కూర్చున్నా ఓ అణా అన్నా వస్తుందా!'

వాంచారయ్య బోసి నోటితో పకాపకా నవ్వాడు. నవ్వి, 'ఓరేస్తారుబాబూ అడికి ముష్టి! అణా టీ త్రాగి, ఐదుపైసలు చేతిలోపెట్టి, చిర్లరలేదు! రేపిస్తాలే అనే జనం ఈడకొచ్చేది, యింక అడికి ముష్టెవరు ఏస్తారు.'

'మరెలా!'

'అడికెవరూ దిక్కు నేదుబాబూ! మొన్నామధ్యే జ్వరం వచ్చి చెట్టుక్రింద పడుంటే, నేనేఎళ్ళి యిన్ని టీ నీళ్ళు గొంతులో పోశా! అయిన్నుగట్టిది గనుక బతికాడు. ఆ యిశ్వాసంతో వచ్చి ఈడనే కూకుంటాడు. 'వూరకనే ఎందుకురా, గుడ్డపరుసుకు కూర్చో!' అని నేనే అన్నా! కూసుంటున్నాడు! మిగిలితే యింత ఉప్మో, టీ నీళ్ళ వాడికి పోస్తాను. తిని గుడిసెకెళ్ళి తొంగుంటాడు!'

ఆ రోజుమంచీ, ఆ దుకాణంవేపు వెళ్ళినప్పుడల్లా వాడికి పైసలు వేస్తుండేవాడిని.

మొదటిరోజు పదిపైసలువేస్తే, దాన్ని ఆ రోజల్లా తడిమి చూసుకుంటూ, మురిసిపోతూ కూర్చున్నాడు. మధ్యమధ్య నా గదివేపు, మెరిసేకళ్ళతో చూచాడు ఆ రోజల్లా.

నాకు చాలా ఆనందమేసింది. మాకున్న ధనమంతా నాకింత ఆనందమివ్వదేమో! ఆ పదిపైసలు నాకొక లెక్కలోనిదిగాదు. అదే జకరయ్యకు ప్రాణప్రదమైంది.

వేళ తప్పకుండా వాంచారయ్య దుకాణానికి ప్రథమంగా వచ్చేది జకరయ్య. వస్తూనే వాంచారయ్యకు నమస్కారంచేసి, పాతగోనె పట్టా పరచుకుని, కొట్టు ప్రక్కగా కూర్చునేవాడు.

వాంచారయ్య నిత్యకృత్యాలలో. తాను టీ త్రాగినప్పుడల్లా, జకరయ్య కింత టీ పొయ్యటం ఒక అంశంగా తయారైంది. ఎప్పుడన్నా ఓ బీడీ ముక్క గూడా ఇచ్చేవాడు. వాళ్ళిద్దరి అనుబంధమూ చూస్తుంటే నాకు అప్పుడప్పుడూ ఆశ్చర్యమేసేది.

ఉదయం తొమ్మిది గంటలైనా, బస్తీ నుండి మొదటి బస్సు రాలేదు. జకరయ్య రాలేదు!

బస్సు రాకపోవటంతో, ఈ రోజు దినపత్రిక రాదు. పత్రిక చూడందే, నాకా రోజు ఏమిటోగా వుంటుంది! అదో పిచ్చిగా తయారైంది.

దేశ దేశాలలో జరిగే విశేషాలు తెలునుకోవాలంటే దినపత్రిక మినహా మా వూళ్ళో మరో సాధనం, రేడియో తప్ప మరేం లేదు. నాకు పేపరంటేనే మోజు! అది పట్నంనుంచి బస్సు వస్తేగానీ రాదు!

వాన తగ్గింది. ఐనా, కారుమేఘాలింకా అలాగే వున్నాయి. చల్లటిగాలి వుండి వుండి వీచసాగింది.

మర్రిచెట్టుక్రింద ఆబోతు, వాన తగ్గటంతో ఊళ్ళోకి షికారు బయలుదేరింది. బజార్లో, బురదలో నీళ్ళల్లో ఆడుకుంటున్న పిల్లలు, కేరింతలు కొడుతూ, ఆబోతువెంట బయలుదేరారు.

ఒకరూ, అరా మనుషులు, గొడుగులు వేసుకుని, వీధుల్లో తిరగసాగారు.

కుర్చీలో కూర్చుని కూర్చుని విసుగు రావటంతో, లేచి మేడదిగి క్రింది కెళ్ళా!

వరండాలో నాన్నగారు వాలుకుర్చీలో పడుకుని, లంకాకుచుట్ట కాలుస్తూ, పాలెగాడు చెబుతున్న వాన విషయాలు వింటున్నాడు.

పెద్దవాగుకు గాడినిండా నీళ్ళొచ్చాయట. బస్తీనుంచి వచ్చిన బస్సు వాగుదగ్గరే ఆగిపోయిందట! తూర్పుచేలో వరంతా పడిపోయిందట ఆవానకు. వూరి చెరువుకు కళింగం దగ్గర గండి పడేలా వుందని రైతులంతా తెల్లవారంగానే తట్టలు బుట్టలు తీసుకెళ్ళారుట.

ఇవి వాడు చెబుతున్న విషయాలు.

మా నాన్నకూ, బెల్లంగొట్టిన రాయికీ పోలిక లున్నాయి. ఆయన కెంతసేపూ, సుష్టుగా తినటమూ, లంకపొగాకు చుట్టలు కాల్చటమూ అలవాటు. ఆ రెండూ తండ్రి తాతలు సంపాదించిన ఆస్తిపాస్తులవల్ల సమకూరటంవల్ల, ప్రపంచం యావత్తూ, వానా వరదలో మునిగిపోయినా ఆయనకు చీకు కుట్టినట్లు వుండదు.

అయన బద్ధకానికి, మరొక ఉదాహరిణేమిటంటే...గేదెదూడ వూడదీసుకు పాలు త్రాగుతున్నా చూస్తూ, చుట్ట కాల్చుకుంటూ వుంటాడేగానీ లేచి వెళ్ళి దాన్ని కట్టేయడు. జీతగాడు రావాలి, ఏవేళకైనా కట్టేయ్యాలి! లేదా దారిపొయ్యే వూళ్ళో వాళ్ళొచ్చి, ఈయన సంగతి తెలిసినవాళ్ళు కట్టెయ్యాలి.

మా నాన్న సంగతి తెలిసీ, పాలెగాడెందుకు ఆయనకి విషయాలు చెబుతున్నాడో నా కర్థంగాలేదు.

అక్కణ్ణుంచి చిన్నగా వాంచారయ్య దుకాణానికి వెళ్ళాను. దారంతా ఒకటే బురద. రేగడినేల కావటంతో, ఇంకలా బురద కాళ్ళకు అతుక్కుపోసాగింది.

నన్ను చూస్తూనే, వాంచారయ్య, కుర్చీలోంచి లేచి ఆహ్వానించాడు.

పొయ్యిమీద నీళ్ళు తెర్లిపోతున్నాయి. పంచదారమీద ఈగలు బైఠాయించి విందులు కుడుస్తున్నాయి!

'ఇవ్వాళ బస్సురాలేదు!'

యాత్రికులు

'అవును బాబూ! పెద్దవాగుకి పోయొచ్చాయట!'

'జకరయ్య రాలేదు!'

'ఆడికి రాత్రినుంచీ వళ్ళెరగని జరం బాబూ! అడ్ని చూసొచ్చేసరికి అలీశమైనాది పొద్దున! శానా తీవ్రంగావుంది బాబూ జొరం!'

'డాక్టరుగారు...'

'బలేవాళ్ళు బాబూ! డబ్బుగలవాళ్ళకు జొరమొచ్చినా, డాటరూవస్తాడు. ఆడికి మింగ మెతుకులేదు! ఆడికి వైద్యంచేసి, డాటరు ఏంతింటాడు బాబూ!' నాంచారయ్య ముహంలో దిగులు గోచరమైంది. ఆకాశంలోకిచూస్తూ, 'భూవిమ్మీదనూ నూకలుంటే బతుకుతాడు. లేదూ ఈసాయంత్రానికి...' ఆతర్వాత నాంచారయ్యకు మాటలు పెగల్లేదు. కళ్ళల్లో ఒక్కింతనీరు తిరిగింది.

వెళ్ళి వేడివేడి టీ తెచ్చియిచ్చాడు! మళ్ళీ చిన్నగా వాన ప్రారంభమైంది. బజార్లో ఆడుకునే పిల్లలు వానను ఆహ్వానిస్తూ పాటలు పాడసాగారు.

సోమయాజుల గారింట్లోంచి పొగ బద్ధకంగా, సిగ్గుపడుతూ పైకి రాసాగింది.

సిగరెట్ ముట్టించుకున్నాను. నాంచారయ్య వచ్చి ప్రక్కన కూర్చున్నాడు. మొహం మ్లానమైపోయింది.

'బాబూ! జకరయ్య పుట్టిపెరిగిన వూళ్ళో కన్నుమూస్తాడు. ఆడదృష్టవంతుడు బాబూ! నాకెవరున్నారు చెప్పండి? ఈ వూరుని నమ్మికు బ్రతుకుతున్నాను. హఠాత్తుగా యములాళ్ళు బేగిరం రమ్మని కబురుతెస్తే?...' ఆగిపోయాడు. బహుశా యములాళ్ళని గురించి ఆలోచిస్తు వుండవచ్చు.

అవును! ఏ ముంది?

ఆలోచిస్తూ కూర్చున్నాను.

పెద్దవాగుదగ్గర దిగిన యాత్రికులు వస్తున్నారు. అందరి గుడ్డలు సామాన్లు తడిసి, బురద కొట్టుకున్నాయి.

ఆ వచ్చిన ప్రయాణీకులను చూస్తూనే, నాంచారయ్య, యములోళ్ళ ఆలోచన మానేసి, పొయ్యిలో మంట పెద్దదిచేసి, టీ డికాషను తయారు చేయసాగాడు.

నాకు పేపరు రాలేదు. బస్సులోనే కండక్టరు దగ్గరుండిపోయుంటుంది. ఇంటికెళ్ళి జీతగాణ్ణి పంపిద్దామని లేచాను.

వాన బాగా పెద్దదైంది, కొన్ని వందల పశువులు డొంకన పరుగెత్తుతున్న శబ్దం; వీధుల్లో నీళ్ళు, నైలాన్‌చీర ధరించి నట్లుంది కనబడ్డంతవరకు. ఇళ్ళూ, పొలాలు, చెట్లు!

మళ్ళా వెళ్ళి కుర్చీలో చతికలబడ్డా!

గోడమీది సినిమాతార ముహాలమీద బల్లి కాపలా కాస్తున్నది. పొగచూరిపోయిన గోడలనిండా, ఇలవేలుపులు, వివిధ భంగిమల్లో అవతరించారు!

ఇంతలో ఓ నల్లటి కుర్రాడు, తెల్లటి గుడ్డ లేసుకుని, వానలో, బురదలో నానిన బూట్లేసుకుని దుకాణంలోకి ప్రవేశించాడు. తలమీద ఆచ్ఛాదనగా వున్న జేబురుమాలుతో తడిసిన ముహం, ముంజేతులు తుడుచుకుని, వెళ్ళి ఓ మూల బల్లమీద కూర్చుని, చుట్టూ కలయచూశాడు.

'టైమెంతయిందండి?'

చెప్పాను.

ఏదో గొణుక్కున్నాడు. నాంచారయ్యను పిల్చి 'టీ ఏనా?... భోజనంకూడా పెడతావా?' అనడిగాడు.

నాంచారయ్య క్షణం ఆలోచించి, 'ఈ వూరు మీకు క్రొత్తా?' ప్రశ్నించాడు!

'ఊఁ!'

'ఏం పనిమీద వచ్చారు?'

'ఒకాయిన్ని చూసిపోవాలి'

'ఎవరో!'

ఆ నల్లటి, తెల్లగుడ్డల యువకుడు మాట్లాడలేదు. 'నీ కెందుకీ వివరాలు?' అన్నట్టు చూసి 'భోజనం పెట్తారా?' అనడిగాడు.

'ఆలశ్యమౌతుంది!'

'ఫరవాలేదు! ముందు తినటానికేమైనా ఇచ్చి, యిన్ని టీ నీళ్ళు పొయ్యండి' అని గోడకుచారగిల పడిపొయ్యాడు.

వాన నిలబడి కురవసాగింది! వీధుల్లో నీళ్ళు తాముపాముల్లా పరుగెడుతున్నాయి!

నాంచారయ్యదగ్గర గొడుగు తీసుకుని ఇంటికి బయలుదేరా.

* * *

నాకు భోజనం చెయ్యగానే, నిద్రపోవటం అలవాటు. ఆ అలవాటు, ఈ కాలం ఆ కాలం అనకుండా యధావిధిగా కొనసాగించబడుతున్నదంటే, మాది భుక్తికి లోటులేని సంసారం గావటమే!

నిద్రలేచేసరికి సాయంత్రం మూడు గంటలైంది. ఆవేళటికి నాగుదాటి బస్సు ఊళ్లోకొచ్చి, మర్రిచెట్టుక్రింద విశ్రాంతి తీసుకోసాగింది.

పేపరుకోసం జీతగాణ్ణి పంపిద్దామనుకుంటుండగానే, కండక్టరు, కుర్రాడికిచ్చి పేపరు పంపించాడు.

బీహార్‌లో క్షామం! ఉత్తరప్రదేశ్‌లో వరదలు! భారత ప్రధాని విదేశీ పర్యటన కార్యక్రమం! మిజోల తిరుగుబాటు అణచివేతకు సైన్యం సన్నద్ధం! దక్షిణ వియత్నాంలో గెరిల్లాల దాడి! అమెరికన్ సైనికుల మరణం! చక్కెర ధర హెచ్చింపు! పిల్లాడు తప్పిపోయినాడు!

పేపరు మడిచి ప్రక్కన పారేశాను!

వాన తగ్గింది. ఎండ, జ్వరపడ్డ వాడి నవ్వులా వుంది. కప్పలు బృందగానం చేయసాగాయి.



కోడెదూడొకటి నడిరోడ్డుమీద నిలబడి బుసలుకొడుతున్నది.

ఇంతలో నాంచారయ్య వచ్చాడని కబురొచ్చింది. క్రిందకి వెళ్ళాను.

నాంచారయ్య ముహం, నల్లబడిపోయింది. నన్ను చూడగానే కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు. 'ఆడు ఎళ్ళిపోయినాడు బాబూ!' అన్నాడు.

ఆడంటే......జకరయ్య!

నే పది పైసలు వేసినప్పుడు, బావి ఆప్యాయంగా తడుముకొంటూ, నా వేపు కృతజ్ఞతగా చూస్తున్న వాడి ముహం జ్ఞాపకానికొచ్చింది.

'ఎప్పుడు?'

'ఇప్పుడే బాబూ! ఓ అర్ధగంటైంది!'

మరణంవల్ల కొందరికి బాధలు తీరిపోతాయి! మరికొందరికి బాధలు సంక్రమిస్తాయి!

మరి జకరయ్య: మరణంవల్ల అతడి బాధలు తీరిపోయినవి! ఒక విధంగా, బ్రతుకు భయంకరమైన వాళ్ళకు మరణం వరం లాంటిది!

ఐనా నాంచారయ్య, జకరయ్య మరణానికి బాధపడుతున్నాడు! ఒక ఊరుకాదు, కులంకాదు! మతంగాదు! కనీసం వయస్సు ఒకటిగాదు!

'బాబూ! ప్రొద్దునవచ్చాడే కుర్రాడు... అదే బాబూ! తెల్లటి గుడ్డలనల్ల కుర్రాడు! జకరయ్యను మాట్లాటానికే వచ్చాడు! ప్రొద్దున చెప్పటానికి సిగ్గుపడ్డాడు. జకరయ్యకు ప్రమాదకరంగావుందని ఎళ్ళేసరికి, అక్కడున్నాడు. నన్నుచూసి సిగ్గుపడ్డాడు! బాబూ!'

'జకరయ్యకు చుట్టమా?'

'అదే తెలియదు బాబూ! కానీ ఓ యినయం కనిపెట్టినా బాబూ! జకరయ్య స్పృహ ఉన్నంతవరకూ, ఆ కుర్రాడివేపే చూస్తూ, ఎదో గొణుక్కోసాగాడు. ఎంత ప్రయత్నించినా నాకు మాట వినపడలా! ఆడికేమో మాట పడిపోయినాది! ఈ కుర్రాడేమో, ఆడి కళ్ళ అదేపనిగా చూస్తూ వున్నాడు బాబూ!'

'తెలిసినవాడేమో?'

నాంచారయ్య మాట్లాడలేదు. ముడుచుకు కూర్చున్నాడు. క్షణమాగి, 'వెళ్ళొస్తా బాబూ, ఆడి కులపోళ్ళంతా కూడి మద్దాన్నం నుంచి ఒకటే చర్చలు జరుపుతున్నారు, ఆడికి సమాధెవరు చెయ్యాలాని! ఖర్చు ఆ నల్లకుర్రాడు పెట్టుకుంటున్నాడు! నే వెలతా బాబూ!'

నాంచారయ్య వెళ్ళిపోయాడు. బాగా ఎదిగిన జొన్నకర్రలా వుంటాడు నాంచారయ్య! రాటపాకులా క్షణం కూర్చోకుండా ఏదో పని చేస్తూనేవుంటాడు, బ్రతకటానికి!

సాయంత్రం కరిగిపొయ్యేకొద్దీ, కారు మేఘాలు క్రమ్ముకోసాగాయి. రాత్రికి ఉధృతంగా వాన కురవచ్చు! పేపరు చదువుతూ వుంటే ప్రొద్దుపోయిన సంగతే తెలియలేదు!

నాంచారయ్య టీ దుకాణంముందు లాంతరు వ్రేళ్ళాడదీసివుంది! నాంచారయ్య సామానంతా కదుక్కుని సర్దుకుంటున్నాడు.

బస్టికిపొయ్యే బస్సులో జనం ఆట్టే వున్నట్టులేదు! క్లీనరు కుర్రాడు కేకలు పెడుతున్నాడు బస్సు బయలుదేరబోతోందోయ్ అని!

స్నానంచేసి భోజనంచేసి వచ్చేసరికి—మళ్ళా



"పనామా" బ్లేడ్లతో క్షవరం చేసికొనడం ఆనంద దాయకం. ఆ సుఖం అనన్యమైనది. ఉత్సాహకరమైన క్షవరానికి ఉత్తమమైనది "పనామా"

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
69 సంవత్సరములనుండి
ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు 17

వాయిదాల మీద ట్రాన్సిస్టర్లు

నెలకు రు. 30/- ల
వాయిదా చెల్లుబడిమీద
'నేషనల్' పోర్టబుల్
3 బ్యాండ్లు ఆల్

వరల్డ్ ట్రాన్సిస్టరుగా వనులనట్టి ప్లాస్టిక్
కాబినెట్‌లో పొందండి. వ్రాయండి.

JAGSON AGENCIES (WAP M-88)
P. B. 1212, Delhi-6

6 నెలలు ఉచిత బహుమతి

స్త్రీలకు అందాన్నిచ్చే కాశ్మీర్ ఆర్ట్ చీరెల. సరికొత్త ఆకర్షణీయ వ్యైన నమూనాలలోను రంగులలోను లభ్యము. పుత్రులగిన్నట్టు మూడ్పు గలవి పెద్ద సైజులలో మాత్రమే లభించును. 1 డీలక్స్-చీరెరు. 11లు; 2 రు. 20లు; 3 కి రు. 28లు; 4 రు. 36/- రెండు లేక అంతకు పై చీరెలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గుడ్డ ఉచితం మీ ఆర్డరును పోస్టు పార్శిల్ ద్వారా పంపెదము.

ARVIND AGENCIES (APW-22)
P. B. 1408. Delhi-6.

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 5-50.
(1) కొక్కోకశాస్త్రం (2) సుహాగ్రాత్ (3) చుంబన పద్ధతులు, (4) 84 ఆసనములు, (5) రహస్యఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/-. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.

SULEKHA TRADERS.
(WAT-7) Beat No. 13. Aligarh.

యాత్రికుం

మేడమీదకు రాత్రి తొమ్మిదైంది.

గాలి చల్లగా వీచసాగింది. మిణుగురు పురుగులు, చీకట్లో గుంపులు గుంపులుగా నృత్యం చేయసాగాయి! కప్పలు చచ్చిపోయిన వ్యక్తి తాలూకు బంధువుల్లా, గొల్లున ఏడ్వసాగాయి, ఉండీ ఉండీ!

అబోతు వానలో తాపీగా నడుస్తూవుంది వీధిలో!

'ఇంకా నిద్రపోలేదా బాబూ!'

నాంచారయ్య, గొడుగు మడిచి మూలన పెట్టి నిలబడున్నాడు.

'రా కూర్చో' కుర్చీ ముందరికి నెట్టాను!

'మీరు నిద్రపోవటం లేదని వీధిలోంచి చూసివచ్చాను బాబూ!'

'ఏమిటి సంగతులు? ఇంతరాత్రప్పుడు వచ్చావు?'

నాంచారయ్య పైకప్పుకున్న ఉత్తరీయం తొలగించి, చొక్కాలోపల జేబులోంచి, ఓ డైరీ తీశాడు.

'ఆ తెల్లగుడ్డల నల్లకుర్రాడిది బాబూ ఈ పుస్తకం! మర్చిపోయి వెళ్లిపోయాడు! జకరయ్యకు ఆ కుర్రాడు బంధువేమోనని నా అనుమానం! చూడండి బాబూ!'

నాకు నవ్వొచ్చింది జకరయ్య చచ్చిపోయాడు— బ్రతికుండగా లేని బంధువులు, అతగాడు చచ్చిపోయాక వస్తారా! వచ్చిన జకరయ్యకు ఆస్తి ఏమీలేదు! అయినా నాంచారయ్యకు తాపత్రయం!

డైరీతీసి చూశాను!

కరుణాకర్! 1940 లో జననం! ఇప్పటిదాకా కాన్వెంట్‌లో ఉండి చదువుకుంటున్నాడు. బి.యస్సీ. పరీక్ష వ్రాశాడు!

ఆ విషయాలన్నీ నాంచారయ్యకు చెప్పాను.

నాంచారయ్య కళ్ళు విప్పుకు చూడసాగాడు నా వేపు.

డైరీ అంతా తిరగేశాను! అన్నీమామూలు దినచర్యకు సంబంధించినవే!

ఒక పేజీ మడచివుంటే తీసి చూశాను!

ఆగష్టు...8 'మా నాన్న బ్రతికే వున్నాడని ఈ రోజు తెలిసింది. ఈ రోజు ఫాదరీ ఆ విషయం చెప్పాడు. ఊరు, పేరు అన్నీ చెప్పి, వెళ్లి చూసిరమ్మన్నాడు!

నాకు నమ్మకం లేదు. ఇన్నాళ్ళుగా, అనాథగా పెరుగుతున్న నాకు తండ్రివున్నాడని ఇంతకుముందు ఆయనగాని మరెవ్వరుగానీ చెప్పలేదు! మరివ్వాళ ఎందుకు చెప్పారో! ఆయన అబద్ధం చెప్పడు. రెండు మూడు రోజుల్లో వెళ్లిచూసి రావాలి!'

'చూశారా బాబూ! ఆ నల్లకుర్రాడు జకరయ్య కొడుకే! ఆ కుర్రాడ్ని చూడగానే నాకూ అనిపించింది బాబూ! ఆ తర్వాత చదవండి!'

ఆగష్టు 9: 'మేరీతో సినిమాకెళ్లాను. పెళ్లి చేసుకోమంటుంది. నెలకూడ తప్పిందట! ఐతేమాత్రం! దానికి నేనే కారణమంటే ఒప్పుకోను! దానికున్న ప్రియుల్లో నే నొకణ్ణి అంతే! రేపు ఊరెడుతున్నానని చెప్పా! తనూ వస్తానంది! పీడ! దీన్నొదిలించుకోవాలి!'

నాంచారయ్య మాట్లాడలేదు! ముఖం బిగుసుకు పోయింది.

ఆగష్టు 10: 'జకరయ్య చచ్చిపోయాడు కొన్ని నిమిషాల క్రింద! ఆ మనిషి విచారిస్తే నాకు తండ్రిలామాత్రం లేదు. పైగా వాడు ముష్టివాడు. నల్లగా, ఎండిపోయి, బ్రతికుండగానే శవంలా వున్నాడు! గాజు కళ్ళు, బోడిగుండు, మొలకు గుడ్డలేదు, ప్రక్కకు బట్టలేదు, ఇంట్లో ఓ వస్తువు లేని ఈ ముష్టివాడు, నా తండ్రా?

నే నమ్మను! అనవసరంగా ఫాదర్ వేధించాడు. ఈ రోజంతా క్రిమినల్ వేస్టు!

చిన్నప్పుడు, నే పుట్టగానే మిషన్‌వాళ్లకి నన్నిచ్చేరుట! పెరిగి పెద్దయిందాకా, తమ విషయం చెప్పొద్దన్నారు. ఇదంతా ఫాల్స్! నాకు తండ్రిలేడు! ఒకవేళ వున్నా ఈ జకరయ్యనే ముష్టివాడుమాత్రం గాదు!'

నాంచారయ్య కళ్లవెంట నీళ్ళు ధారగా కారసాగాయి!

'అన్యాయం బాబూ! ఆ వచ్చిన కుర్రాడు జకరయ్య కొడుకే బాబూ! నాకు తెలుసు!'

'ఎలా తెలుసు?'

'అంతే బాబూ! నే లేకుండా చూసి ఆ కుర్రా డెళ్లిపోయాడు. లేకపోతేనా......'

నా చేతిలో డైరీ లాక్కుని నాంచారయ్య వెళ్లిపోయాడు.

నాకంతా విచిత్రంగా కనుపించిందిదంతా!

కాసేపటికి నాంచారయ్య టీ దుకాణంలోంచి పెద్దమంట కనుపించింది.

బహుశా ఆ డైరీ, తగలబెడుతున్నాడేమో నాంచారయ్య!